# సంగ్రహణాత్మక మూల్యాంకనము-3

## మాదిరి ప్రశ్నాపత్రము - తరగతి - 10 - సాంఘిక శాస్త్రం పేపర్-II

## (తెలుగు మీడియం)

| | | |
|---|---|---|
| **కాలము : 2 గం॥ 45 ని॥** | **పార్టు - A & B** | **గరిష్ఠ మార్కులు : 40** |
| **కాలము : 2 గం॥ 15 ని॥** | **పార్టు - A** | **గరిష్ఠ మార్కులు : 30** |

---


**సూచనలు :**
1. ప్రశ్నాపత్రం చదువుకోవడానికి 15 నిమిషాలు, జవాబులు రాయడానికి 2.30 గంటలు కేటాయించ బడింది.
2. పార్టు-A ప్రశ్నలకు జవాబుపత్రంలో జవాబులు వ్రాయాలి.
3. పార్టు-A ప్రశ్నాపత్రాన్ని విద్యార్థులు తమవెంట తీసుకెళ్ళవచ్చు.
4. MAP మరియు PART-B (బిట్‌పేపర్) లను జవాబుపత్రానికి జతచేసి ఇన్విజిలేటర్‌కు ఇవ్వాలి.

## సెక్షన్ - I

**సూచనలు :**
1. క్రింది నాలుగు ప్రశ్నలకు ఒకటి లేదా రెండు వాక్యాలలో జవాబులు రాయండి.
2. ప్రతి ప్రశ్నకు ఒక మార్కు. 4×1 = 4 మార్కులు

1. మొదటి ప్రపంచ యుద్ధం తరువాత, భవిష్యత్తు యుద్ధాల నివారణకు నానాజాతి సమితిని ఏర్పాటుచేసినప్పటికీ, రెండవ ప్రపంచయుద్ధం తప్పలేదు. ఈ పరిస్థితికి దారితీసిన ఏవేని రెండు ప్రత్యేక అంశాలను వ్రాయండి.

2. క్రింది రేఖాచిత్రాన్ని పరిశీలించండి, ఏ దశాబ్దకాలంలో అణ్వాయుధాల తయారీలో రష్యా, అమెరికాను మొదటిసారి అధిగమించింది?




*Graph 1 : US and USSR nuclear stockpiles*

3. భారతదేశ చిత్తు పటాన్ని గీచి బంగాళాఖాతాన్ని గుర్తించండి.

4. రెండవ ప్రపంచ యుద్ధానికి హిట్లర్ ప్రధాన కారకుడైనప్పటికీ, అతనిలోని ఏ లక్షణాలపట్ల జర్మన్ ప్రజలు ఆకర్షితులయ్యారు?

## సెక్షన్ - II

**సూచనలు :** 1. అన్ని ప్రశ్నలకు జవాబులు రాయండి.
2. ప్రతి ప్రశ్నకు రెండు మార్కులు. 5×2 = 10 మార్కులు

5. తీవ్ర సంచలనాల యుగంగా పేరొందిన 20వ శతాబ్ద కాలంలో తీవ్ర ఆర్థికమాంద్యం సంభవించి, ప్రపంచ ఆర్థిక వ్యవస్థ ఛిన్నాభిన్నమైంది. ఈ పరిస్థితికి దారితీసిన కారణాలు వ్రాయండి.

6. భారతదేశం సమాఖ్య వ్యవస్థగా ఉండి, అదే సమయంలో దేశ ఐక్యతను కాపాడటానికి ముసాయిదా రాజ్యాంగం అవలంబించిన విధానాలేవి?

7. మీ గ్రామ పంచాయితీ అభివృద్ధిలో భాగంగా వివిధ పనులకై ప్రభుత్వం నిధులు మంజూరు చేసింది. ఈ పనులకు సంబంధించిన సమాచారాన్ని నీవు ఏవిధంగా తెలుసుకుంటావు?

8. గత వేసవిలో ఉష్ణోగ్రతలు తీవ్రంగా పెరగడానికి ప్రధాన కారణం – సూర్యుని హానికర కిరణాలను అడ్డుకునే ఓజోన్ పొర, కాలుష్యం వల్ల దెబ్బతినడమేనని శాస్త్రజ్ఞులు గుర్తించారు. ఈ నేపథ్యంలో ఓజోన్ పొర పరిరక్షణకు నీవు అందించే సూచనలేవి?

9. భారతదేశ స్వాతంత్ర్యానికి ముందు 1947 ఫిబ్రవరిలో మౌంట్ బాటన్ తీసుకున్న నిర్ణయాలపై మీ అభిప్రాయం రాయండి.

## సెక్షన్ - III

**సూచనలు :** 1. క్రింది నాలుగు ప్రశ్నలకు జవాబులు రాయండి.
2. ఈ ప్రశ్నలకు అంతర్గత అవకాశం (Internal Choice) కలదు.
3. ప్రతి ప్రశ్నకు 4 మార్కులు. 4×4 = 16 మార్కులు

10. కార్మికుల, రైతుల తీవ్ర అసంతృప్తి నుండి పుట్టిందే రష్యాలోని సోషలిస్టు విప్లవం. ఈ విప్లవం తరువాత రష్యాలోని కార్మికుల, రైతుల స్థితిగతులలో ఎలాంటి మార్పులు సంభవించాయి? ఈ దిశగా స్టాలిన్ చేసిన కృషిని వివరించండి.

(లేదా)

20వ శతాబ్ద కాలంలో చైనాలో ఆవిర్భవించిన రెండు ప్రధాన రాజకీయ పార్టీలేవి? వాటి వలన చైనాలో సంభవించిన సామాజిక, ఆర్థిక మార్పుల గురించి రాయండి.

11 క్రింద ఇచ్చిన పేరాను చదివి, సమాధానము రాయండి.

"బ్రిటిష్ వాళ్ళలాగానే ఫ్రెంచి వలస పాలకులు కూడా వలసపాలిత ప్రజలు అనాగరికులని, తమ పాలనతో ఆధునిక నాగరికత ఫలాలను అందించటం తమ కర్తవ్యమని భావించారు. 'స్థానికులను' నాగరికులుగా చెయ్యటానికి విద్య ఒక మార్గంగా భావించారు."

ప్ర : వలసపాలిత ప్రజలకు నాగరికత నేర్పించే నెపంతో, ఐరోపా పాలక దేశాలు వారిపట్ల అనాగరికంగా ప్రవర్తించాయి. వ్యాఖ్యానించండి.

(లేదా)

"1992 లో అప్పటి ప్రధాని పి.వి. నరసింహారావు నేతృత్వంలో ప్రవేశపెట్టిన సరళీకృత ఆర్థిక విధానాల కారణంగా భారతదేశంలోకి విదేశీ సరకులు రావటంతో భారతీయ పారిశ్రామిక వేత్తలకు ప్రపంచ ఉత్పత్తిదారులతో పోటీపడక తప్పలేదు. దీనివల్ల విదేశీ కంపెనీలు భారతదేశంలో పరిశ్రమలను నెలకొల్పాయి. వ్యాపారాలు మొదలుపెట్టాయి."

ప్ర : భారతదేశ సరళీకృత ఆర్థిక విధానం రెండువైపులా పదునైన కత్తిలాంటిది. వ్యాఖ్యానించండి.

12. క్రింది పట్టికను పరిశీలించి, దిగువన ఇవ్వబడిన ప్రశ్నలకు సమాధానాలు వ్రాయండి.

*1980ల నుంచి సంకీర్ణ ప్రభుత్వాలు కొన్ని రాజకీయ పార్టీలు*

| నేషనల్ ఫ్రంట్ | యునైటెడ్ | నేషనల్ డెమోక్రాటిక్ అలయన్స్ |
|---|---|---|
| **అధికారంలో ఉన్న పార్టీలు**<br>జెడి, డిఎంకె, ఎజిపి, టిడిపి జమ్ము & కాశ్మీర్ నేషనల్ | **అధికారంలో ఉన్న పార్టీలు**<br>జెకెఎన్‌సి, టిడిపి, టిఎంసి, | **అధికారంలో ఉన్న పార్టీలు**<br>జెడియు, ఎస్ఎడి, ఎఐఎడిఎంకె, జెకెఎన్‌సి, తృణమూల్ కాంగ్రెస్, |
| **మద్దతునిచ్చిన పార్టీలు** | **మద్దతునిచ్చిన పార్టీలు** | **మద్దతునిచ్చిన పార్టీలు** |

ఇది ప్రభుత్వంలో భాగస్వాములైన లేదా మద్దతు ఇచ్చిన అన్ని రాజకీయ పార్టీల జాబితా కాదు. తరచు, అయిదుగురు లేదా అంతకంటే ఎక్కువ ఎంపీలు ఉన్న పార్టీలను పేర్కొన్నాం.

A. భారతదేశంలో మొట్టమొదటి సంకీర్ణ ప్రభుత్వం ఎప్పుడు ఏర్పడింది?

B. పై పట్టికలోని మూడు సంకీర్ణ ప్రభుత్వాలలోనూ భాగస్వామియైన పార్టీ ఏది?


C. తృణమూల్ కాంగ్రెస్ పార్టీ ఏ రాష్ట్రానికి చెందినది?

D. రాజకీయ పార్టీలు సంకీర్ణ ప్రభుత్వంలో భాగస్వాములవడానికి, కేవలం మద్దతు ఇవ్వడానికి గల తేడా ఏమిటి?

(లేదా)

క్రింది కమ్మీ చిత్రాన్ని (Bar Graph) పరిశీలించి, దిగువనున్న ప్రశ్నలకు సమాధానం వ్రాయండి.

**గ్రాఫ్ : 2 ఆయుధ పోటీ**




*1880–1914 మధ్య ప్రధాన శక్తులైన జర్మనీ, ఆస్ట్రియా–హంగరీ, బ్రిటన్, రష్యా, ఇటలీ, ఫ్రాన్స్‌ల సైనిక ఖర్చు (మూలం: టైమ్స్ ప్రపంచ చరిత్ర అట్లాసు,లండన్, 1978)*

A. పై కమ్మీచిత్రం (Bar Graph) లోని సమాచారాన్ని పట్టిక రూపంలోకి మార్చండి. 2మా.

B. 1880 నుండి 1914 వరకు సైనిక ఖర్చును 300% పైగా పెంచుకున్న 6 ప్రధాన దేశాల పేర్లు రాయండి. 1మా.

C. పారిశ్రామికీకరణకు, ఆయుధపోటీకి గల సంబంధం ఏమిటి? 1మా.

13 క్రింది పేరాను చదవండి.

చైనాలో సన్‌యట్–సేన్ గణతంత్ర విప్లవం సాధించిన తరువాత వియత్నాంలో కూడా గణతంత్ర, ప్రజాస్వామిక పాలనను ఏర్పాటుచేయడానికి అక్కడి ప్రజలు ప్రేరణ పొందారు. చాలామంది విద్యార్థులు ఆకాలంలో కొత్త రాజకీయ భావాల గురించి తెలుసుకోవడానికి చైనా, ఫ్రాన్స్, రష్యా దేశాలకు వెళ్ళసాగారు.

మీకు ఇవ్వబడిన అవుట్‌లైన్ ప్రపంచపటంలో పై పేరాలో పేర్కొన్న దేశాలను గుర్తించండి.

(లేదా)

మీకు ఇవ్వబడిన అవుట్‌లైన్ ప్రపంచపటంలో క్రింది వాటిని గుర్తించండి.

A. జపాన్ ఉన్న మహాసముద్రం.

B. తైవాన్‌కు అతిసమీపంలోని దీవుల సముదాయం

C. బోల్షివిక్ విప్లవం సంభవించిన దేశం

D. ఐక్యరాజ్య సమితి ప్రధానకార్యాలయం గల నగరం.

## సంగ్రహణాత్మక మూల్యాంకనము-3

## మాదిరి ప్రశ్నాపత్రము - సాంఘిక శాస్త్రం పేపర్-II

## తరగతి - 10

| | | |
|---|---|---|
| కాలము : 2 గం॥ 45 ని॥ | పార్టు - A & B | గరిష్ఠ మార్కులు : 40 |
| కాలము : 30 ని॥ | పార్టు - B | గరిష్ఠ మార్కులు : 10 |

| సామర్థ్యాలు | విషయావగాహన | పా.చ. వ్యాఖ్యానించండి | సమాచార నైపుణ్యాలు | సమకాలీన అంశాలపై ప్రతిస్పందన ప్రశ్నించటం | పట నైపుణ్యాలు | ప్రశంస సున్నితత్వం | మొత్తం |
|---|---|---|---|---|---|---|---|
| ప్రశ్న నంబర్లు | 1, 2, 5, 6, 10 Part B: 14-27 | 11 | 2, 12 Part-B: 28, 29 | 7, 8 | 3, 13 Part-B: 32, 33 | 4, 7, 9 Part B: 30, 31 | 13 Part B: 20 |
| మార్కులు | | | | | | | |
| గ్రేడు | | | | | | | |

**సూచనలు :** 1. సరిఅయిన జవాబును ఎన్నుకొని వాటికెదురుగా ఉన్న అక్షరాన్ని A, B, C మరియు D లలో ఒకదానిని CAPITAL LETTERS ద్వారా బ్రాకెట్‌నందు గుర్తించుము.

2. ప్రతి ప్రశ్నకు $^1/_2$ మార్కు కేటాయించడమైనది.

3. కొట్టివేతలు, దిద్దడం వంటివి పరిగణనలోకి తీసుకోబడవు.

4. అన్ని ప్రశ్నలకు సమాధానము యివ్వవలెను.

### సెక్షన్ - IV

**సూచనలు :** 1. ప్రతి ప్రశ్నకు $^1/_2$ మార్కు. $20\times{}^1/_2$ = 10 మార్కులు

14. ఐక్యరాజ్యసమితి లక్ష్యం కానిది ( )

A) శాంతిని నెలకొల్పడం B) మానవహక్కులను కాపాడడం

C) రెండు కూటములను సమన్వయపరచటం D) సామాజిక ప్రగతిని ప్రోత్సహించడం

15. 1929 తీవ్ర ఆర్థికమాంద్యం ఫలితం ( )

A) ధరలు తగ్గిపోవడం B) కర్మాగారాలు మూతపడటం

C) ప్రజల కొనుగోలుశక్తి తగ్గడం D) పైవన్నీ

16. క్రింది వానిని జతపరచండి. ( )

1. సన్‌యెట్‌సెన్ ( ) (a) పర్యావరణవాది
2. హెచిమిన్ ( ) (b) ఆధునిక చైనా నిర్మాత
3. కెన్‌సారోవివా ( ) (c) లాంగ్ మార్చ్
4. మావోజెడాంగ్ ( ) (d) వియత్నాం

A) 1-a, 2-b, 3-c, 4-d B) 1-b, 2-d, 3-a, 4-c
C) 1-d, 2-c, 3-a, 4-b D) 1-d, 2-a, 3-c, 4-b

17. నైజీరియా ఈక్రింది దేశం యొక్క వలస రాజ్యముగా ఉండేది ( )

A) బ్రిటన్ B) ఫ్రాన్స్ C) జర్మనీ D) స్పెయిన్

18. క్రింది ఇవ్వబడిన సంఘటనలను అవి జరిగిన సంవత్సరాల ఆధారముగా వరుసక్రమంలో అమర్చండి. ( )

1) భారత రాజ్యాంగ సభ ఏర్పాటు 2) క్విట్ ఇండియా ఉద్యమము
3) ముస్లింలీగ్ ఏర్పాటు 4) భారతదేశ స్వాతంత్ర్యం

A) 1, 2, 3, 4 B) 3, 2, 1, 4 C) 3, 1, 4, 2 D) 4, 3, 1, 2

19. తెభాగ ఉద్యమము యొక్క ఉద్దేశ్యం ( )

A) రైతుల రుణమాఫీ చేయడం B) దున్నేవాడికి భూమి ఇవ్వడం
C) కౌలును మూడింట రెండువంతులు ఇవ్వడం D) వెట్టిచాకిరీ నిర్మూలన

20. క్రింది వాక్యాలలో ఏవి సరిఅయినవి ( )

(1) భారత రాజ్యాంగం భారత పౌరులకు ఏక పౌరసత్వం కల్పించింది.
(2) భారత సమాఖ్యలో ద్వంద్వ రాజ్యతంత్రాలు ఉన్నప్పటికీ ద్వంద్వ న్యాయవ్యవస్థలు లేవు
(3) భారత రాజ్యాంగాన్ని సవరించడానికి అవకాశం లేదు

A) (1) మాత్రమే సత్యం B) (2) మాత్రమే సత్యం
C) (1), (2), (3) సత్యం D) (1), (2) సత్యం

21. రాష్ట్రాల పునఃవ్యవస్థీకరణ సంఘం - 1953 లో సభ్యులు కానివారు క్రిందివానిలో ఎవరు? ( )

A) జవహర్‌లాల్ నెహ్రూ B) ఫజల్ ఆలీ
C) K.M. ఫణిక్కర్ D) హృదయనాథ్ కుంజ్రు

22. 42వ రాజ్యాంగ సవరణ ఉద్దేశము ( )

A) ఎన్నికల వివాదాలలో న్యాయస్థానాలకు చోటులేకుండా చెయ్యడం

B) రాష్ట్రప్రభుత్వాలతో పోలిస్తే కేంద్రప్రభుత్వాన్ని బలపరచడం

C) న్యాయవ్యవస్థ పార్లమెంటుకు లోబడిఉండేలా చేయడం

D) పైవన్నీ

23. క్రిందివానిలో జాతీయపార్టీ ( )

A) తెలుగుదేశం

B) కాంగ్రెసు

C) YSR కాంగ్రెస్

D) అసాం గణపరిషత్

24. భారతదేశంలో టెలికం విప్లవంను ఆరంభించినది ( )

A) ఇందిరాగాంధీ B) పి.వి.నరసింహారావు C) రాజీవ్‌గాంధీ D) మన్‌మోహన్‌సింగ్

25. సూయజ్ కాలువ ఈ దేశంగుండా పోతుంది ( )

A) ఈజిప్టు B) సోమాలియా C) సౌదీఅరేబియా D) టర్కీ

26. సారా వ్యతిరేక ఉద్యమం జరిగిన రాష్ట్రం ( )

A) మణిపూర్ B) మధ్యప్రదేశ్ C) అస్సోం D) ఆంధ్రప్రదేశ్

27. ఉచిత న్యాయసహాయానికి అర్హులు కానివారు ( )

A) వార్షిక ఆదాయం లక్షరూపాయలు కంటే ఎక్కువ ఉన్న వ్యక్తులు

B) షెడ్యూల్డు కులాలు లేదా షెడ్యూల్డ్ జాతులకు చెందిన వ్యక్తులు

C) పారిశ్రామిక కార్మికులు

D) స్త్రీలు, పిల్లలు

ఈక్రింద ఇవ్వబడిన పేరా చదివి 28, 29 ప్రశ్నలకు సమాధానమిమ్ము.

భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చిన సమయములోనే ప్రచ్ఛన్నయుద్ధం మొదలయ్యి ప్రపంచమంతా USA, USSR నాయకత్వంలో రెండు కూటములుగా విడిపోయింది. జవహర్‌లాల్ నెహ్రూ ఏ శిబిరంలో చేరకుండా రెండింటికీ సమదూరంలో ఉంటూ విదేశీ విధానంలో స్వతంత్రంగా వ్యవహరించ సాగాడు.


28. కమ్యూనిస్టు కూటమికి నాయకత్వము వహించిన దేశం ( )

A) USA B) USSR C) భారతదేశం D) బ్రిటన్

29. అలీన విధానాన్ని అనుసరించిన దేశం ( )

A) బ్రిటన్ B) భారతదేశం C) USA D) USSR

30. ప్రక్క పటములో సూచించిన '1' ప్రాంతంలో నివసిస్తున్న తెగ ( )




A) యొరుబా

B) ఈబో

C) హుసాపులాని

D) బోయర్స్

31. ప్రక్క పటములో సూచించిన 'A' ప్రదేశములో జరిగిన సంఘటన ఏది?




A) సైలెంట్ వ్యాలీ ఉద్యమము

B) మైరాపైబీ ఉద్యమము

C) చిప్కో ఉద్యమము

D) నర్మదా బచావో ఆందోళన

32. పౌరహక్కులు, ఇతర ఉద్యమాల నేపథ్యములో క్రింది వానిలో నీవు దేనితో ఏకీభవిస్తావు ( )

A) శాంతియుతముగా ఉద్యమాన్ని నడపాలి

B) ఉద్యమాలలో మహిళలకు ప్రాధాన్యత ఇవ్వకూడదు

C) హింసాత్మక దాడుల ద్వారానే ఉద్యమ లక్ష్యాలు నెరవేరుతాయి

D) పైవేవీ కావు

33. వియత్నాం యుద్ధములో పోరాడేందుకు అమెరికా పౌరులు వ్యతిరేకించారు. దీనిని ఎందుకు ప్రశంసించవచ్చును అనగా ( )

A) అన్యాయమైన యుద్ధములో పాల్గొనాలనుకోకపోవడం

B) వియత్నాం ప్రజల మానవహక్కులను గౌరవించడం

C) ఈ యుద్ధం అమెరికా పౌరుల అంతరాత్మలకు వ్యతిరేకంగా భావించడం

D) పైవన్నీ